ARK MEDIA SUBSCRIBE

TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్తే రేపటి వెలుగుకు నిదర్శనం   ఎడిటర్ : కనుకుల ఆనంతరెడ్డి   జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in   94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 204 | శుక్రవారం, ఆగస్టు 14, 2026 | పేజీలు : 04 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 94932 72754

# తొలిసారిగా ఎర్రకోటపై వందేమాతరం గీతాలాపన శుభ సూచకం-అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

**సంస్కార భారతి ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 150వ సంవత్సర ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే. విద్యార్థులకు బహుమతుల ప్రధానం**

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ ఆగస్టు 14:**





తొలిసారిగా న్యూఢిల్లీలోని ఎర్రకోటపై వందేమాతరం గీతాన్ని ఆలపన చేయడం ఒక శుభ సూచకమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మీడియాకు తెలిపారు, నిజామాబాద్ నగరంలో సంస్కార భారతి మరియు ట్రస్మా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వందేమాతరం 150వ సంవత్సరాల ఉత్సవ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించిన సమయంలో వందేమాతరం నినాదం ఒక ఉద్యమ శక్తిగా మారింది అని అర్బన్ ఎమ్మెల్యే, ధన్పాల్ సూర్యనారాయణ అన్నారు, జైలు శిక్షలు తుపాకీ తూటాల దెబ్బలను ఎదుర్కొన్న నాటి స్వాతంత్ర సమరయోధులు భారతదేశానికి స్వాతంత్రం వచ్చే వరకు వందేమాతరం నినాదాన్ని ఎట్టి పరిస్థితిలోనూ విడిచిపెట్టలేదని అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ భారత దేశ గత 150 ఏళ్ల చరిత్రలో వందేమాతరం గీతం ది ఒక గొప్ప ప్రయాణం అని అర్బన్ ఎమ్మెల్యే అన్నారు, ఈ యొక్క వందేమాతరం 150 వ సంవత్సరాల ఉత్సవం సందర్భంగా నగరంలోని సంస్కార భారతి మరియు ట్రస్మా ఆధ్వర్యంలో వందేమాతరం గీతం పై నిజామాబాద్ నగరంలోని పలు పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా నిజామాబాద్ నగరంలో నూతనంగా నిర్మిస్తున్న కళాభారతి ఆడిటోరియానికి సంబంధించిన పెండింగ్ సమస్యలపై ఇప్పటికే తాను అనేకసార్లు స్థానిక మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అరకొర నిధుల విడుదల వలన ఈ యొక్క కళాభారతి నిర్మాణం ముందుకు సాగడం లేదని అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా అంతకుముందు విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తో పాటు సంస్కార భారతి నగర అధ్యక్షులు రాజకుమార్ సుబేదార్, సంస్కార భారతి తెలంగాణ సాహిత్య విధా ప్రముక్ గంట్యాల ప్రసాద్ ట్రస్మా జిల్లా అధ్యక్షులు కొడాలి కిషోర్ స్థానిక బిజెపి కార్పొరేటర్లు నాగోల లక్ష్మీనారాయణ జ్యోతి మురళి ఇతర స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలి

ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులను పరిరక్షించాలి

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య





**నేటి ప్రభాతదర్శిని జనగామ ఆగస్టు 13 :**

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, బ్యాక్లాగ్ ఖాళీల భర్తీ, పదోన్నతులు, సేవా అంశాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసీటి కేసులు, ఇతర సమస్యలపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీ, వర్గాల వారికి అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులను, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, వాటి పురోగతిపై ఛైర్మన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి, పథకాల తీరును సంబంధిత శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని సంక్షేమ పథకాలు, రిజర్వేషన్ల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి, విద్య, ఉపాధి, గురుకులాలు, గిరిజన సంక్షేమ కార్యక్రమాలపై ఛైర్మన్ కు వివరించారు. ఈ నేపథ్యంలో ఛైర్మన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్ విధానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఉద్యోగుల హక్కులను పరిరక్షించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వారి భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే సబ్ ప్లాన్ నిధులలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖలలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాలని సూచించారు. అదే విధంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఛైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టీ వర్గాల వారి సమస్యలు ఏమైనా ఉంటే అధికారులు మానవీయ కోణంలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని, బాధితులను గౌరవంగా కూర్చోబెట్టి వారి సమస్యలను ఓపికగా వింటేనే వారికి న్యాయం జరిగిందనే నమ్మకం కలుగుతుందని, వారి ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రతి అధికారి సున్నితంగా వ్యవహరించాలని సూచించారు. వారి అభివృద్ధికి, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని అధికారులకు సూచించారు. సివిల్ రైట్స్ డే నిర్వహించాలని, ఈ సమావేశాలకు స్థానిక ఎస్పై, తహసీల్దార్లతో పాటు శాఖాపరమైన అధికారులు తప్పక హాజరుకావాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కె. లక్ష్మి నారాయణ, రాంబాబు నాయక్, సంతోష్ నాయక్, శంకర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాతృ నాయక్, సీపిఓ చినకోట్యా నాయక్, డిఎంహెచ్ఓ వాణి శ్రీ, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి విక్రమ్, ఎసీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలు వర్గాల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన విస్తృతంగా కల్పించాలి

**రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలి**

**రోగులకు కౌన్సెలింగ్, మెరుగైన వైద్యం అందించాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ఎయిడ్స్ నియంత్రణపై ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**





**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, ఆగస్టు -13**

ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎయిడ్స్ నియంత్రణపై వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, విద్య, యువజన శాఖ, జడ్పీ సీఈవో తదితర అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎయిడ్స్ పాజిటివ్ కేసులు ఎన్ని ఉన్నాయి? వారు ఎక్కడ వైద్య సేవలు పొందుతున్నారు? మందులు, కౌన్సెలింగ్ తదితర సేవలు ఎక్కడ పొందుతున్నారని అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో మొత్తం 1283 పాజిటివ్ కేసులు ఉన్నాయని, వారికి నెలనెలా మందులు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ దవాఖానల్లో ఎయిడ్స్ రోగ నిర్ధారణ పరీక్షలు చేయాలని, రోగులకు నిరంతరం వైద్యం, మందులు, కౌన్సెలింగ్ చేయాలని సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వేములవాడ ఏరియా ఆసుపత్రి, అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. పాజిటివ్ కేసులు వచ్చిన చోట పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఒక షెడ్యూల్ సిద్ధం చేయాలని, దాని ప్రకారం పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. యువత, విద్యార్థులకు అవగాహన సమావేశాలు, పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి క్షేత్రం అభివృద్ధితో మారనున్న రూపురేఖలు

**కుంభమేళా తరహాలో పుష్కరాలు నిర్వహిస్తాం**

**సాంఘిక సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**నేటి ప్రభాత దర్శిని జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలతో ధర్మపురి రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం ధర్మపురి 15వ వార్డు అంబేద్కర్ భవన నిర్మాణ పనులను మంత్రి అడ్లూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ధర్మపురి పట్టణంలోని వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణాలకు నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురిలో భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా అంబేద్కర్ భవన నిర్మాణం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గ్రౌండ్ ఫ్లోర్లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. మరో రెండు అంతస్తులు విద్యార్థుల చదువు కావలసిన ఏర్పాట్లు చేస్తామని మంత్రి వివరించారు. ధర్మపురి క్షేత్ర వైభవాన్ని పెంచేందుకు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించగా ఇందులో ధర్మపురిలో రూ. 37 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వీటితోపాటు టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 15 కోట్లతో పాటు అమృత పథకం ద్వారా నిధులు సాధించి ధర్మపురి లో అభివృద్ధి పనులు కొనసాగిస్తామని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో ధర్మపురి క్షేత్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగి ధర్మపురి రూపురేఖలు మారనున్న ట్లు మంత్రి వివరించారు. మంత్రి వెంట ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనభట్ల దినేష్ తోపాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఎరువుల బుకింగ్ యాప్‌పై అవగాహన కల్పించిన ఏఈఓ





**నేటి ప్రభాతదర్శిని బాన్సువాడ ప్రతినిధి**

బాన్సువాడ మండలం కాడులాపూర్ గ్రామంలో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్ "ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్" యాప్ – ఎరువుల బుకింగ్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈవో జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, పొలం పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు ఆధార్ కార్డుకు మొబైల్ నంబర్ లింక్ చేసుకుని ఉండాలని, తప్పనిసరిగా రైతు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎరువులను యాప్ ద్వారానే బుకింగ్ చేసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట లాభదాయకమని, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చని,ఈ పంట సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ పైపులు సబ్సిడీపై అందజేస్తామని తెలిపారు. అధిక యూరియా వాడడం వల్ల చీడపీడలు, తెగుళ్లు సోకే అవకాశం ఉందని, కావున సూచించిన మోతాదులో దఫాదఫాలుగా యూరియా వాడాలని రైతులకు సూచించారు. సదస్సు అనంతరం శివారులో సాగు అవుతున్న మొక్కజొన్న, సోయా, కందిపంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అంకుశ్, ఉప సర్పంచ్ పత్రు, గడిగే గణేష్, గడిగే శంకర్, ఆరె మనోజ్, రామదాసు, అస్సన్ తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ, ఏటిసి లో వాలీబాల్ పోటీల ప్రారంభం

**ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ దర్ని మధుకర్...**
**టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (నేటి ప్రభాత దర్శని):**

జిల్లాలోని మంచిర్యాల ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి లో కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం అంతర్ ఐటిఐ వాలీబాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి లు విచ్చేసి, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి సెంటర్ లో వాలీబాల్ పోటీలు నిర్వహించడం చాలా గర్వకారణమని తెలిపారు. ఈ పోటీలలో సుమారు 8 ఐటీఐ ల నుంచి విద్యార్థులు పాల్గొంటున్నారని, అందరూ ఉత్సాహంగా ఆడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి సెంటర్ లోని కాంపౌండ్ వాల్ ఇతర సమస్యల పరిష్కారానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ సహాయంతో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి, సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ, ఏటిసి జన్నారం ప్రిన్సిపల్ రమేష్, వరంగల్ ప్రిన్సిపల్ రమేష్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కార్యదర్శి సుధాకర్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, కోశాధికారి సతీష్ కుమార్, ఈసి సభ్యులు సాహితి, ఐటీఐ సిబ్బంది పాల్గొన్నారు.




# కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న సిపిఐ జన జాతర







**కామారెడ్డి నేటి ప్రభాత దర్శిని. ప్రతినిధి./భిక్కనూర్**

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రచార జాత మూడవరోజు. భిక్కనూరు మండలం . గ్రామం. కంచర్ల. పెద్ద మల్లారెడ్డి చేరిన సిపిఐ ప్రచార జాత మరియు పాదయాత్ర గ్రామాలకు చేరడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు ముఖ్యఅతిథిగా రావడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెంచిన నిత్యవసర ధరలను పెట్రోల్ గ్యాస్. మరియు ప్రైవేటు రంగాలను అప్పజెప్పిన ఎల్ఐసి బ్యాంకింగ్ రవాణా రంగాలను కేంద్ర ప్రభుత్వము బిజెపి ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఆమె అన్నారు ఇప్పటికే సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని పెంచిన ధరల వల్ల ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారని ఆమె అన్నారు అదేవిధంగా రైతుల సమస్యలు రైతులకు గిట్టుబాటు ధర పండించిన పంటకు కనీస ధర నిర్ణయం కేంద్ర ప్రభుత్వం చేయాలని ఇప్పటివరకు ఎరువులను పంపిణీ చేయలేక రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు అదేవిధంగా గ్రామాల్లో యువకులు చదువుకొని హైదరాబాద్ కేంద్రం వెళ్లిన ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మారిపోయారని కేంద్ర ప్రభుత్వము సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయలేదని అదేవిధంగా నల్లధనాన్ని తీసుకువస్తానన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తెలియదని అదేవిధంగా బడా బాబులు అంబానీ ఆదాని లాంటి వారి ఆస్తులు రోజుకు పెరుగుతుంటే పేదల ప్రజల కనీసం ఉద్యోగులుగా పనిచేస్తున్న కార్మికులు పని గంటలు 10 గంటలు పని నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని గ్రామాల్లో ఉపాధి హామీ లాంటి చట్టాలను తీసివేయడం జరిగిందని పని లేక యువకులు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె అన్నారు అదేవిధంగా మహిళలకు మహిళా రిజర్వేషన్లు కల్పించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రేపు కామారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని. గ్రామస్థాయి రైతులకు సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ గారు. సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్ జిల్లా నాయకులు దేవయ్య ప్రవీణ్ సిద్ధిరాములు ఎల్లయ్య రాజమణి జంపయ్య రేణుక శారద రాజమల్లు నరసయ్య. రాజ్యం సాయిలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పోలీసుల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా నిందుతుల అరెస్ట్





**గూగుల్, టెలిగ్రామ్ ద్వారా మీసేవ, మనీ ట్రాన్స్‌ఫర్ కేంద్రాల వివరాల సేకరణ.**
**బాధితుల నుండి సుమారు 15 లక్షల వరకు మోసాలు.**
**నిందుతులపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలల్లో 28 కి పైగా కేసులు.**
**నిందుతుల నుంచి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ.18 వేల నగదు స్వాధీనం.**
**మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు.**

**రాజన్న సిరిసిల్ల జిల్లా13:నేటి ప్రభాతదర్శిని**

ఈసందర్భంగా డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ... నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లోని అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30) సూర్యాపేటకు చెందిన వ్యక్తిగా, ప్రస్తుతం హైదరాబాద్ మీర్‌పేట్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్ కుమార్ (31) అనే వ్యక్తులు మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్సాక్షన్ సెంటర్లకు సంబంధించిన ఫోన్ నంబర్లను గూగుల్, టెలిగ్రామ్ ద్వారా సేకరిస్తు అమాయక బాధితులకు ఫోన్ చేసి, తాము ~ూా× శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారిగా పరిచయం చేసుకుని, పోలీస్ అధికారులకు అత్యవసరంగా హాస్పిటల్ ఖర్చుల కోసం డబ్బులు అవసరమయ్యాయని, వెంటనే ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపించాలని నమ్మించే వారని,నిందితులు తమ నేరానికి అనుగుణంగా ముందుగానే ఒక పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, తమ సర్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి వారి నంబర్‌ను తీసుకుని,ఆ తర్వాత ఆ నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారని, డబ్బులు బదిలీ అయిన అనంతరం నిందితులు పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని తెలిపారు. ఇందులో భాగంగా నిందితులు సాయిచంద్, శరత్ కుమార్‌లు చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసి, తాము చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి ~ూా× శ్రీనివాస్ రెడ్డిగా మాట్లాడుతున్నామని పరిచయం చేసుకున్నారు. తన బాబు ప్రాణం బాగోలేక హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చేర్పించామని, అత్యవసరంగా రూ.70,000 అవసరముందని, డబ్బులు పంపిస్తే హైదరాబాద్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని పెంటయ్యను నమ్మించారు.నిందితులు చెప్పిన మాటలను నిజమని నమ్మిన పెంటయ్య డబ్బులు పంపేందుకు సిద్ధం కాగా, నిందితులు హైదరాబాద్‌కు చెందిన ఒక పెట్రోల్ బంక్ ఫోన్ నంబర్‌ను అతనికి ఇచ్చారు. ఆ నంబర్‌కు రూ.70,000 ఆన్‌లైన్‌లో పంపించాడు. డబ్బులు పంపిన అనంతరం నిందితులు తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. దీంతో తాను మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు చందుర్తి సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక ఆధారాలను ఉపయోగించి నిందితుల అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, నిందితుల నుంచి నేరం ద్వారా సమకూరిన సొమ్ములో భాగంగా రూ.18,000 నగదు, నేరానికి ఉపయోగించిన మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందుతులను అరెస్ట్ చేసిన సి.ఐ రవీందర్,ఎస్.ఐ రమేష్, ఆర్.ఎస్.ఐ జునైద్, సిబ్బందిఅనిల్, గంగ రెడ్డి, డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు.. బాధితులకు అందజేత

**నేటి ప్రభాత దర్శిని ! హైదరాబాద్, చంద్రాయణ గుట్ట!**







చార్మినార్ జోన్ ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు బాధితుల ఫిర్యాదు రావడంతో అట్టి ఫిర్యాదు పై ఛత్రినాక ఇన్ స్పెక్టర్ కోటేశ్వరరావు, ఛత్రినాక డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్, కృష్ణమూర్తి నాయుడు, డిటెక్టివ్ ఎస్సై, మహమ్మద్ మాజీద్ అలీ, తో పాటు క్రైమ్ టీం సిబ్బంది కలిసి ,మొబైల్ ఫోన్ యొక్క ఐ,ఎం,ఈ, ఐ ,నెంబర్ ప్రకారం కొత్తగా వచ్చిన (సి, ఈ,ఐ,ఆర్ )ప్రోటల్ ద్వారా (21)ఫోన్లను రికవరీ చేసి వాటికి సంబంధించిన వ్యక్తులను ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఛత్రినాక ఇన్ స్పెక్టర్ కోటేశ్వరరావు, డిఐ, కృష్ణమూర్తి నాయుడు చేతుల మీదుగ (21) మంది బాధితులకు సెల్ ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఛత్రినాక ఇన్ స్పెక్టర్ కోటేశ్వరరావు, మాట్లాడుతూ ప్రజలు పోగొట్టుకున్న వెంటనే స్థానిక పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయడం వల్ల(జజు×=) ద్వారా రికవరీ చేయడం సులభంగా అవుతుందని అన్నారు.

నేటి ప్రభాతదర్శిని
TS 24 0026809
www.netiprabhatadarshini.in 94932 72754

# ప్రభుత్వ విద్యాసంస్థను బలోపేతం చేస్తున్నాం







### రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (నేటి ప్రభాత దర్శని):**

ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిల్లా విద్యాధికారులు, మండల విద్యాధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి సంచాలకులు జి రమేష్ , ఎఎస్పిడి శ్రీహరిలతో పాటు విద్యార్థుల నమోదులో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల గత విద్యా సంవత్సరం కంటే 10 శాతం విద్యార్థులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, మంచిర్యాల జిల్లా 96.16 శాతంతో మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. సమాజం దిశను మార్చే ప్రభావవంతమైన విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, తద్వారా క్షేత్రస్థాయి ఉపాధ్యాయుడు నుండి జిల్లా విద్యాధికారి వరకు అందరి సమన్వయంతో ప్రణాళికబద్ధంగా విద్య వ్యవస్థను పటిష్టం చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో విద్య వ్యవస్థ అభివృద్ధిలో అవలంబించిన విధానాలు, చేపట్టిన కార్యక్రమాలు, పాటించిన ప్రత్యేక వ్యూహాలు, నిర్వహించిన వినూత్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులతో విద్యా శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై ఒక రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విద్యార్థుల తల్లిదండ్రులలో నమ్మకం కలిగి మంచిర్యాల జిల్లాలో 4 వేల 9 మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలు ప్రారంభించడం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలల బాలికల వసతి గృహాలలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో విద్యార్థుల చేరికలు అధికంగా జరిగాయని తెలిపారు. అంగన్వాడీ సిబ్బందితో సమన్వయం చేసుకోవడం వలన ప్రాథమిక పాఠశాలలు, ప్రీ ప్రైమరీ పాఠశాలలలో నమోదు పెరగడం, ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరిన సందర్భంలో యు – డైస్ లో విద్యార్థుల రికార్డు బదిలీ కొరకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణ, పాఠశాల, స్కూల్ కాంప్లెక్స్, మండలాల వారీగా లక్ష్యాన్ని, బాధ్యతలను కేటాయించి పర్యవేక్షించడంతో పాటు లోపాలను సరిదిద్దడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలలో 5వ తరగతిలో ఉన్న విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలను సందర్శించి అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను స్వయంగా దగ్గరుండి సమీప ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్నామని, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో 7వ, 8వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులను ఉన్నత పాఠశాలలలో చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 2025-26 లో అత్యధిక విద్యార్థుల నమోదు చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో చర్చించడం, ప్రభుత్వ పాఠశాలలలో అమలవుతున్న కార్యక్రమాలు, అందుతున్న సౌకర్యాల పట్ల తల్లిదండ్రుల సమావేశంలో అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా అత్యధిక విద్యార్థుల నమోదు సాధ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల జిల్లా విద్యాధికారులు, 630 మంది మండల విద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (నేటి ప్రభాత దర్శని):**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించిన స్థలాన్ని సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, తరగతి గదులు, భోజనశాల, వంటశాల, త్రాగునీటి వసతి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థుల స్థాయికి అనుగుణంగా, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలని, విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంపొందించే విధంగా బోధనా పద్ధతులను అవలంబించాలని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం సకాలంలో అందించాలని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుద్ధ్య చర్యలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటులో భాగంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి కేటాయించిన పాఠశాల నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ పాఠశాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని తెలిపారు. మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వివిధ ధ్రువపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి మండల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు సైకిళ్లు, కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు మదాసి రమాదేవి బాల్య మిత్రురాలు ఎంటి రాజేశ్వరి సహకారంతో సుమారు 1 లక్ష 80 వేల రూపాయల విలువ గల సైకిళ్లు, కుట్టుమిషన్ విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు. బాలికల విద్యాభ్యాసానికి ఇటువంటి సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. మండల తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, ఇటీవల కురిసిన వర్షాలతో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించారు. గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన, గ్రామసభ అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా డిసిఈబి కార్యదర్శి పి మహేశ్వరరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు..
### వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్




**మందమర్రి, ఆగస్టు 13 (నేటి ప్రభాత దర్శని):**

విద్యార్థుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దానికి అనుగుణంగా విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని మండలం లోని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్ లు తెలిపారు. పొన్నారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (జెడ్పీహెచ్ఎస్) రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగంగా విద్యార్థులకు ఉచిత షూ లను పంపిణీ చేయగా, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెంచాల మధు ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు షూలు అందజేశారు. అదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్)లో గ్రామ సర్పంచ్ సెగ్యం వెంకటేష్ విద్యార్థులకు షూలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల మధు, సెగ్యం వెంకటేష్ లు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు సైతం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని, క్రమశిక్షణతో పాఠశాలకు వెళ్లి విద్యను అభ్యసించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం పుస్తకాలు, బ్యాగులు, బట్టలు, షూలు, మధ్యాహ్న భోజనం వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలనేదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యా వాలంటీర్ కమిటీ అధ్యక్షురాలు గోగు సుమలత, ప్రధానోపాధ్యాయుడు రాఫిల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పెంచాల రాజలింగు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఉత్తమ ఉద్యోగుల ఎంపిక

### ఉత్తమ సింగరేణియన్ గా కేకే 5 గని కోల్ కట్టర్ మురుకుంట్ల మల్లేష్



**మందమర్రి, ఆగస్టు 13 (నేటి ప్రభాత దర్శని):**

దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏరియా నుండి ఉత్తమ సింగరేణియన్ తో పాటు 12మంది ఉద్యోగులను ఎన్నుకోవడం జరిగిందని సింగరేణి ఏరియా పర్సనల్ డిజిఎం సిహెచ్ అశోక్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఏరియా నుండి ఉత్తమ సింగరేణియన్ గా ఏరియాలోని కేకే 5 గని లో కోల్ కట్టర్ గా విధులు నిర్వహిస్తున్న మురుకుంట్ల మల్లేష్ ఎంపికైయ్యారని, ఇయనను ఆగస్టు 15న కొత్తగూడెంలోని ప్రకాష్ స్టేడియం లో నిర్వహించు సెంట్రల్ ఫంక్షన్లో సింగరేణి సిఎండి బుద్ధ జ్యోతి ప్రకాష్ చేతుల మీదుగా సన్మానంతో పాటు ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉత్తమ ఉద్యోగులుగా ఏరియాలోని కేకే 5 గని చెందిన కోల్ కట్టర్ మంద అనిల్ కుమార్, సపోర్ట్ మెన్ బత్తిని అంజయ్య, కాసీపేట 1 గనికి చెందిన ఫిట్టర్ మేడం బాలకోట రెడ్డి, జనరల్ అసిస్టెంట్ ధరణి తిరుపతి, కాసీపేట 2 గనికి చెందిన సపోర్ట్ మెన్ రెంక రాజ్ కుమార్, ఫిట్టర్ బొమ్మ శ్రీనివాస్, శాంతిఖని గనికి చెందిన జనరల్ అసిస్టెంట్ సూర రవి కుమార్, సీనియర్ మైనింగ్ సర్దార్ కోరుపోలు హరిప్రసాద్, కేకే ఓసిపి కి చెందిన జనరల్ అసిస్టెంట్ కల్వల శంకర్, జనరల్ అసిస్టెంట్ గోగు రాజన్న, ఆర్కేపి సిహెచ్పి కి చెందిన జనరల్ అసిస్టెంట్ మల్లారపు తిరుపతి లు ఎంపికైయ్యారని తెలిపారు. ఈ 11 మంది ఉద్యోగులను పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ చేతుల మీదుగా సన్మానంతో పాటు ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



TS 24 0026809
నేటి ప్రభాతదర్శిని
www.netiprabhatadarshini.in 94932 72754



శుక్రవారం | హైదరాబాద్
14-08-2026
www.netiprabhathadarshini.com

# పోలీసుల పేరుతో సైబర్ మోసాలు

### అంతర్ జిల్లా నిందితుల అరెస్ట్



**నేటి ప్రభాత దర్శిని,ఎల్లారెడ్డిపేట ఆగస్టు 13**

పోలీసుల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఇద్దరు అంతర్ జిల్లా సైబర్ నిందితులను చందుర్తి పోలీసులు అరెస్ట్ చేసినట్లు వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు వెల్లడించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, సిమ్ కార్డులు, రూ.18 వేల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అరెస్టయిన వారు నల్గొండ జిల్లా మోతే మండలానికి చెందిన ప్రస్తుతం హైదరాబాద్ అల్మాస్‌గూడలో నివాసం ఉంటున్న కిలుకాని సాయిచంద్ (30), సూర్యాపేట జిల్లాకు చెందిన ప్రస్తుతం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కట్కూరి శరత్‌కుమార్ (31) డీఎస్పీ వివరాల ప్రకారం, నిందితులు గూగుల్, టెలిగ్రామ్ ద్వారా మీసేవ కేంద్రాలు, మనీ ట్రాన్స్‌ఫర్ సెంటర్ల ఫోన్ నంబర్లను సేకరించేవారు. అనంతరం బాధితులకు ఫోన్ చేసి, తాము ×××× శ్రీనివాస్ రెడ్డి అనే పోలీస్ అధికారులమని పరిచయం చేసుకుని, హాస్పిటల్ ఖర్చుల కోసం అత్యవసరంగా డబ్బులు అవసరమని నమ్మించేవారు. మోసానికి ప్రత్యేక పద్ధతి అనుసరించిన నిందితులు ముందుగా పెట్రోల్ బంక్ సిబ్బందిని సంప్రదించి, తమ వాహనం లేదా బోర్ బండి రిపేర్‌కు వచ్చిందని, తమ సర్ డబ్బులు వారి ఫోన్ నంబర్‌కు పంపిస్తారని చెప్పి ఆ నంబర్‌ను తీసుకునేవారు. ఆ తర్వాత అదే నంబర్‌ను మీసేవ నిర్వాహకులకు ఇచ్చి, బాధితుల నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు బదిలీ చేయించేవారు. డబ్బులు జమ అయిన తరువాత పెట్రోల్ బంక్ వద్దకు వెళ్లి నగదును తీసుకునేవారని పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో చందుర్తి మండలానికి చెందిన చిలుక పెంటయ్యకు ఫోన్ చేసిన నిందితులు, చందుర్తి పోలీస్ స్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. తమ బాబు హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, అత్యవసరంగా రూ.70 వేల అవసరమని చెప్పి నమ్మించారు. నిందితులు ఇచ్చిన ఫోన్ నంబర్‌కు పెంటయ్య రూ.70 వేలును ఆన్‌లైన్‌లో బదిలీ చేశాడు. అనంతరం నిందితులు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేయడంతో మోసపోయినట్లు గ్రహించిన పెంటయ్య చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ ఆదేశాలపై సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, సైబర్ క్రైమ్ ఆర్ఎస్ఐ జునైద్‌తో పాటు ప్రత్యేక బృందం దర్యాప్తు చేపట్టింది. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 28కు పైగా కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. బాధితుల నుంచి సుమారు రూ.15 లక్షల వరకు మోసాలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ రవీందర్, ఎస్ఐ రమేష్, ఆర్ఎస్ఐ జునైద్, సిబ్బంది అనిల్, గంగారెడ్డిలను డీఎస్పీ శ్రీనివాసులు ప్రత్యేకంగా అభినందించారు.

## అమృత్ టూ స్కీమ్ హస్తవ్యస్తం వంద శాతం నిజమైంది



**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 13 నేటి ప్రభాత దర్శిని:**

అమృత్ టు స్కీం పైప్ లైన్ ద్వారా అంబేద్కర్ నగర్ ప్రధాన రహదారిపై వేసి రోడ్లను అస్తవ్యస్తంగా వదిలి వెళ్ళడంతో రోడ్ల మీద నీళ్లు పారుతున్నాయి. అవసరం లేని చోట్ల పైప్ లైన్ వేయడం ఏంటి అని ప్రజలు వాపోతున్నారు. నీరు రోడ్లపై చేరుతున్నందున వాహనాలు రాకపోకలు తీవ్ర ఇబ్బందిగా కలుగుతున్నదని, కాలనీ వాసులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గుండారం గ్రామంలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు



**నేటి ప్రభాతదర్శిని ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 13 :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామంలో బంజారా సంప్రదాయ పండుగ తీజ్ను గ్రామ సర్పంచ్ ముడావత్ సరోజ చంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బంజారా ఆడపడుచులతో కలిసి సర్పంచ్ ప్రత్యేక పూజల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బంజారా సమాజంలో తీజ్ పండుగను సాధారణంగా తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజుల వేడుకల్లో మహిళలు, యువతులు రంగురంగుల సంప్రదాయ దుస్తులు ధరించి, జానపద గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొంటారు. ఈ పండుగలో ముఖ్యమైన ఆచారంగా గోధుమ మొలకలను (తీజ్) ప్రత్యేకంగా పెంచి పూజలు నిర్వహించడం కొనసాగుతుంది. తొమ్మిదో రోజు ఆ గోధుమ మొలకల బుట్టలను గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిమర్జనం చేస్తారు. గుండారం గ్రామంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా తీజ్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి

### అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు

### స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

**నేటి ప్రభాతదర్శిని పెద్దపల్లి, ఆగస్టు -13:**

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో వైభవంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను డీసీపీ రామ్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ, ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని అన్నారు. పెరేడ్ నిర్వహణ సంబంధించి చేస్తున్న రిహార్సల్స్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి .ప్రకాష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా.బోగ శ్రావణి

### హర్ ఘర్ తిరంగా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు



**నేటి ప్రభాత దర్శిని జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని స్థానిక టౌన్ హాల్ నుండి తహసీల్ చౌరస్తా వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు తో కలిసి బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొన్నారు. జాతీయ జెండాను చేతబూని నిర్వహించిన ఈ తిరంగా ర్యాలీ దేశభక్తి, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. భారతమాతకు జై, వందేమాతరం నినాదాలతో జగిత్యాల పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని, హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమగ్రత,ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా జిల్లా కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా, మండల పదాధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువత మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణరావును పరామర్శించిన మాజీ ఎంపీ వినోద రావు



**నేటి ప్రభాతదర్శిని ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 13 :**

ఎల్లారెడ్డిపేట మండల మాజీ జెడ్పీటీసీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీటీ లక్ష్మణరావు మాతృమూర్తి రత్నమాలమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ గురువారం హరిదాస్‌నగర్ గ్రామంలోని వారి నివాసానికి విచ్చేసి లక్ష్మణ్ రావు తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రత్నమాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి రాష్ట్ర ప్రతినిధి గూడూరి ప్రవీణ్ న్యాలకొండ రాఘవరెడ్డి ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఏఎంసీ మాజీ చైర్మన్ గుల్లపల్లి నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అందే సురేష్ ఎడ్ల సందీప్ రాము యాదవ్ , ఉప్పుల చినరాజం నాయకులు,కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి ఎంపికైన మహర్షి హై స్కూల్ విద్యార్థులు

### సుబ్రతో ఫుట్ బాల్ కప్ అండర్ 17 పోటీలలో ఎంపిక

**నేటి ప్రభాత దర్శిని ఎల్లారెడ్డి పేట ఆగస్టు 13 :**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన జిల్లాస్థాయి సుబ్రతో ఫుట్ బాల్ కప్ అండర్ 17 పోటీలలో మహర్షి హై స్కూల్ విద్యార్థులు మొదటి స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గెలిచిన విద్యార్థులను కరస్పాండెంట్ బూర శ్రీనివాస్ ప్రిన్సిపాల్ శ్వేత ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జోగినపల్లి రవీందర్ రావు,డేవిడ్ ,అజయ్,సాయి కుమార్ మరియు పాఠశాల పి.ఈ. టి అశోక్ కుమార్ అభినందించారు.

